కృష్ణమిశ్రి

శ్రీరఘువల్లభ శతకము

SL no: ~~720~~
743

Acc no. 11665

13704

శ్రీ రస్తు.

శ్రీరామచంద్ర పరబ్రహ్మణే నమః

శ్రీ రామచంద్ర శతకము

18

S.No. 743 | Acc. No. 11665

ఇది గుంటూరు జిల్లా పల్నాడు తాలూకా నాగులవరము కాపురస్థులగు

బెల్లంకొండవారి పాలెం గ్రామ కాపురస్థుడు చిన్నిశ్రీ

నరికొండ లక్ష్మీనృసింహ రాజ కవిచే రచియింపబడి

ఏతత్ గ్రామ నివాసులగు

సీతిరాజు రామచంద్రయామాత్యవర

చే పరిశోధింపబడి

పల్నాడు తాలూకా కొప్పునూరు గ్రామ కాపురస్థులును

వైశ్యకులభూషణుండును, శ్రీరామచంద్ర చరిత్ర

భక్తియుక్తుండును నగు

చిన్ని కాశయ్య గారి

ద్రవ్యసహాయముచే

[illegible] ముద్రితము

మొదటి కూర్పు 250 కాపీలు.

1926 సం॥

[illegible]

రాజు దన పితామహుండు లక్ష్మీనృసిం

రాజ ధీరు డీ శతకంబు రచనజేసి

చరిత పద్యశతక [illegible]

[illegible]

[illegible] ॥

కాపీరైట్ [illegible]

బుమిరాధక ౧

జెన్నొందిరిద్ధాత్రి

జెలగిరకీర్తి చేచిన్ని

జెల్వొందుచుండిరి

। చిత్రజాకా

ము । డగుచు ।

మాడపురంబులో ।

ఘనుడూ॥

ర్తి జెందెను దాన

నుగుచు । మించె

బంధురాకారు

సరువయ్య సరను

పతిహితము చేత

వైవర్థిల్లె సకల

శ్రీ
రామచంద్రశోత్రకము

శ్రీరమాదేవిభుండుసరసీరుహనేత్రుడు రామమూర్తి యి
ద్ధారుణి కొప్పనూరుపురధాముడు నై జెలువొందుచిన్నిశ్రీం
గారకులాబ్ధిసోముడగు కోరయ కిష్టఫలంబులిచ్చియూ
పూరజెలంగు వర్తకుల నొప్పుగ। బోచు ముదంబుమీరగన్ ౧

సీ॥ శ్రీరామపదపద్మ శేవాధురీణులై జెన్నొందిరిద్ధాత్రి
చిన్నివారు। సన్నుతాచారులై సత్యప్రవీణులై జెలగిరికీర్తి చేచిన్ని
వారు। దానరాధేయులై ద్రవ్యసంపన్నులై। జెలొప్పొందుచుండిరి
చిన్నివారు। వార్ధిగాంభీర్యులై వైభవోపేతులై। చిత్తజాకా
రులీ చిన్నివారు। అట్టివరచిన్నివంశసుధాబ్ధిసోము। డగుచు।
రాణించె వైశ్యులం దగణితముగ। కొప్పనూరిపురంబులో।
గురుతరముగ। క్షేమవంతుండు యల్లయ్యనామఘనుడూ॥

గీ॥ ఆమహామహానకు భార్యయై ధరిత్రి। కీర్తిజెందెను దాన
విస్ఫూర్తిచేత। సద్గుణంబుల సావిత్రి సదృశయగుచు। మించె
కనకాంబ శిరులచే నంచితంబూ॥

ఆవధూవరులకు గల్గి రనఘమతులుః। బంధురాకారు
లతులిత బాహుబలులు। జగతి సరువయ్య గురువయ్య సరసు
లెన్న। మించి రకళంక పదవుల నంచితంబూ॥

క॥ సరవయ్యకు తరుణీమణి। నిరతము పతిహితముచేత
నెగడధరిత్రి। న్వరకోటాంబిక సుగుణా। కరయైవర్థిల్లె సకల
కల్యాణములన్.

క॥ గురువయ్యకు సతియై సుం । దరమున దమయంతి యనగ ధరణీస్థలిలో । విరివిగ సద్గుణములచే । మెరసియు కృష్ణాంబపతికి మేలొనగూర్చెన్॥

గీ॥ వినుతమతియైన కృష్ణాంబ విమలగర్భ । శుక్తిముక్తా ఫలంబులై సొంపుమీర । కలిగిరకళంక చరితులై విలసితమగు। వేదములరీతిమించిరి వేడ్కలలర.

సీ॥ కవికల్పవృక్షమై ఘనతరోదారుడై వర్ధిల్లె కాశయ్య వైభవమున । సత్యమందున హరిశ్చంద్ర సమానుడై ప్రబలె నాగయ్య శోభనములలర । సుందరాకారుడై మందరధీరుడై విలసిల్లె సుబ్బయ్య వేడ్కలలర । వార్ధిగాంభీర్యుడై వర్ణితాచారుడై రసికుడై రామచంద్రయ్య మెరసె । ముత్తియములెల్ల నొక్కచో హత్తినట్లు । మోరకులగోత్ర పావనుల్ చారుమతులు । దనరుచుండిరి కీర్తిచే మనుజులెన్న । విరివిగా చిన్నివంశ పవిత్రులగుచు.

సీ॥ వొప్పుగా తమయింటి యుత్తరమున శాస్త్రోక్తముగ కట్టించిరి విమలమైన । రామమందిరము రారాజులు మెచ్చగా నద్దేవతాస్థాన హార్మ్యమెన్న । నలవియే సుజనులకదిగాక తత్పురి నడివీధిలో బావి కడుముదమున । త్రవ్వించి రత్యంత దాక్షిణ్యవంతులై దాని యగాధంబు దలపవశమె । ధరణి జెలొంది దాతలగుచు । వన్నె జెందిరిగద చిన్నివంశమందు । వర్తకులు మెచ్చ మిగిలిరి వైభవమున । ధార్మికులు భాగ్యవంతులు దానయుతులు.

క॥ అందగ్రజుడౌ కాశయ కిందీవరనేత్రియైన సుందరి యగుచు । స్వందితయై శోభిలెశుభ । మందిరయగు రామ

లక్ష్మమాంబ ధరిత్రిన్.

క. ఆదంపతు లిద్దరు కడు । మోదంబున వ్రతమునల్ప మురజిత్కరుణన్ । మేదినిగలిగిరి తనయులు । వేదాంత విచారులతుల వీర్యాలుదారుల్.

సీ॥ కమనీయమూర్తియై కల్యాణవర్తియై విలశిల్లె మల్లయ్య లలితయశుఁడు । మదనసౌందర్యుడై పెదరామ చంద్రయ్య సత్కీర్తిజెందెను సంతతంబు । శ్రీరామభక్తుడై చినరామ చంద్రయ్య మించె శోభనముల నంచితంబు । బాలచంద్రుని మాడ్కి బ్రబలి రిద్దాత్రిలో గుణవంతులగు నైశ్యకోటులెన్న । భూరిసామ్రాజ్యవంతులై బుధనుతులయి । దనరి రకలంక చరితల వినయులగుచు । కన్నికాదేవి కరుణచే కలియుగమున । బొదలి రతులిత భవ్యసంపదలచేత॥

గీ॥ వారిలో మల్లయాఖ్యుని వనితయగుచు । రహిని జెలువొందు సత్యనారాయణమ్మ । బుట్టె పందిరి వీరయ్య పుత్రియగుచు కమలతో సరియౌనని కమలబల్కు॥

గీ॥ సప్తసంతానములు సల్పి సాధుజనుల । బ్రోచువర విన్ని శాశయ్య బుధసుతముగ । రామశతకంబు జెప్పించె రమ్యముగను । తనయశం బిలలోనుండునని తలంచి॥

క॥ ఈ వంశావళి జదివిన । భావంబున రామవిభుని ప్రార్థించినచో । భూవలయంబున జనులకు । కేవల సంపదలు గల్గు కిల్బిషహారమా॥

శ్రీరామచంద్రశతకము.

చంపకమాల వృత్తములు.

మనమున మాటల క్రియలమానక నీచరణద్వయాంబుజా
ర్చన గలుగంగ జేసియు యవిఘ్నము బాపియు వేగ నీవు న
న్ననిశము బ్రహ్మబోధమున గాంచగ జేయవె విష్టరశ్రవా
ఘనుడగు చిన్నికాశయనుగాచిన శ్రీరఘురామచంద్రమా॥ ౧

మామకు కన్నులిచ్చి యొకమానును గర్వముణంచి దుష్టహో
మామను సంహరించి రణమందున వైరులద్రుంచి యెన్నికా
మామను రాజజేశితివి మాధవ భద్రనగాధినాథ యీ
భూమిని చిన్నికాశయను బ్రోచిన శ్రీరఘురామచంద్రమా ౨

గురుతర రోగబాధలను గుందుచు నెక్కడదోచక భవ
చ్ఛరణము లాశ్రయించితిని శౌరి కృతార్థునిజేసి నన్ను నీ
నిరుపమమైన సన్నిధిని నిల్పుమటంచు నుతింతు బ్రోవవే
కరుణను చిన్నికాశయను గాచిన శ్రీరఘురామచంద్రమా॥ 3

తనయుడుజేయుతప్పులను తండ్రి క్షమించినరీతి నన్ను నీ
తనయునిగా దలంచి ఘనదండనజేయక నన్నుబ్రోవవే
దినకరచంద్ర నేత్రనుత దివ్యచరిత్ర పవిత్రగాత్ర వే
గను మును చిన్నికాశయను గాచిన శ్రీరఘురామచంద్రమా ౪

శరణనివచ్చి రేని రిపుసంఘములైనను గాతునన్న నీ
వరమప్రతిజ్ఞ సత్యమని ప్రార్థనజేసితి భద్రశైలమం
దిరకరుణాలవాల శుభదివ్యగుణాకర భక్తపాలనా
మురహార చిన్నికాశయను బ్రోచిన శ్రీరఘురామచంద్రమా॥ ౫

సనకసనంద నాది మునిసన్నుత నీమహనీయ రూపము
న్ననుగొన నెంతవాడనను గావవె నా మొర యాలకించవే
నినుభజియించువారలకు నిత్యసుఖంబొనగూడకుండునా
ఘనముగ చిన్నకాశియను గాచిన శ్రీరఘు రామచంద్రమా॥ ౬

గురుతరమైన యీ యొడలు గొప్పవి పద్దశనొంది చిక్కె వా
క్స్వరము నూనమయ్యెనహహా బధిరత్వము సంభవించెనో
గిరముకొంచెయయ్యె జరిగెన్గత కాలము నీవె నాకుది
క్కరయ భవత్పదంబులతి హర్గమున న్వీడజాలనయ్య స
త్కరుణను చిన్నికాశియను గాచిన శ్రీరఘురామచంద్రమా॥ ౭

సరసిజనాభనిన్ను గనజాలక చచ్చుచు పుట్టుచుండుదు
శ్రుతులఁ జూచి జన్మమె యసహ్య మటంచు భవత్పదంబులం
విడువగసమ్మిమీ భజన వేమర కుండితి నన్ను బ్రోవవే
కరినుత చిన్నికాశియను గాచిన శ్రీరఘురామ చంద్రమా॥ ౮

మానవజన్మమెత్తి బహుమాయల నేను చరించుచుండి య
జ్ఞానముచే చెలంగి పరకాంతల గూడితి మోసమందితిం
బూనెదనీకృపారసము పొందుగ ముక్తి నొసంగవే దయాం
భోనిధి చిన్నికాశియను బ్రోచిన శ్రీరఘురామ చంద్రమా॥ ౯

నినునుతిజేయ శేషుడనె నీరజగర్భుడనే శివుండనే
మనుజులలోన దుర్బలుడ మానుషహీనుడ పాపకర్ముడ
న్మనమున గొల్తునే వినయ మారగన న్కరుణించి ప్రేమచే
గనుగొను చిన్నికాశియను గాచిన శ్రీరఘురామచంద్రమా॥ ౧౦

వ్రతములు జేసినం కనక వర్షమొసంగిన నీదునామ సం
స్తుతి కెనజాలవంచు కడు శోభనమొప్ప నుతింతు నాకు స
ద్గతి దయచేసి బ్రోవవె సుఖప్రదభక్తచకోర చంద్రమా

సతతము చిన్నికాశయను సాదిన శ్రీరఘు రామచంద్రమా। ౧౧

జలధర దేహనీకృపకు సాగిలి మ్రొక్కితినన్ను బ్రోవవే
సలలిత వాక్యజాలబుధ సన్నుత శీలదయాలవాల ని
ర్మలతరఖేల పంక్తిగళ మస్తకబృందవిఘాలనిన్ను నే
గొలచెద చిన్నికాశయకు కోర్కెలొసంగిన రామచంద్రమా౧౨

సురుచిరమైన భోగమును శోభనజాలములియ్యమంచు నీ
చరణసరోజముల్ మదిని సన్నుతిజేతు నిరంతరంబునా
మొరవిని రావదేమి నను మూర్ఖునిగాను దలంచితీవున
త్కరుణను చిన్నికాశయను గాచిన శ్రీరఘురామచంద్రమా॥౧౩

నిరుపమమైన నీకథలు నేర్పున పద్యకవిత్వధాటిచే।
ధరణిరచించినందులకు దాసుని నన్ను కృతార్థుజేయవే।
నరవరకైటభాంతక జనార్దన భక్తఫలప్రదాకా।
కరుణను చిన్నికాశయను గాచిన శ్రీరఘురామచంద్రమా॥ ౧౪

వనజభవాండ పంక్తులను వాసవవందిత నీదుగర్భమం।
దున నొకమాటుదాల్చి పరితోషితచిత్తమున న్వెలుంగుమా।
జనకుడవైన నీమహిమ శంకరుకైనను తెంపశక్యమే।
మనుమని చిన్నికాశయను మాటికినేలిన రామచంద్రమా॥

కలుషలతాల విత్రభవకార్ముక భంజనమౌని మిత్ర ని।
ర్మలతరవేష భక్తజనమానిత శీలదయాలవాలమం।
జలదరహాస సత్వగుణశోభిత కాంచనచేలమాధవా
బాలుపుగ చిన్నికాశయను బ్రోచిన శ్రీరఘురామచంద్రమా॥

ధరనుత మంగళాంగ గజతాపవిమోచన మానిసంగ ని
ర్జరహితకార్యసాంగ కవిసంస్తుత భవ్యదయాంతరంగమా
ధురతరవాక్ప్రసంగ రిపుదోర్బలభూరితమఃపతంగ స

త్కరుణను చిన్నివాళయను గాచిన శ్రీరఘురామచంద్రమా॥
విరివిగ నిన్నుబోలు కడువేలుపులెవ్వరు నింగిజాలు నీ
చరణములం జనించెనని స్నానముజేతురు దేవతాళిస
త్పరమ పవిత్రమూర్తి వయిభాసిలు నిన్గొనియాడశక్యమే
కరుణను చిన్నికాళయను గాచిన శ్రీరఘురామచంద్రమా॥౧౦
అరమరనేయనేల నిపుడాదరమొప్పగ నన్ను బ్రోవవే
కరివరుమున్నుగాచుగతి గాచెదవంచు కృతుల్రచించి నీ
చరణము లాశ్రయించితిని చారుపయోదశరీర మాధవా
కరుణను చిన్నకాళయను గాచిన శ్రీరఘురామచంద్రమా॥౧౧
కరువలిపట్టినిన్నుపూని కాకినిదంతిని యంబరీషువా
నరపతినేలినావనుచు నమ్మితి నామొరలాలకించవే
నిరతమునిన్ను వేడినను నీకృపరాదిక నేమినేతు స
త్కరుణను చిన్నికాళయను గాచిన శ్రీరఘురామచంద్రమా॥
సరసిజసంభవాండములు సాదెటి దాతకు నన్నుబ్రోవదు
ష్కరమె కృతాపరాధుడను గావ కటాక్షము రాకయున్నదో
మరిమరివేడితే దురభిమానము నీకిపుడేలగల్గు స
త్కరుణను చిన్నికాళయను గాచిన శ్రీరఘురామచంద్రమా॥
మ॥ శరణంటిం దరిజేర్చుమంటి కృపచే సామ్రాజ్యమిమ్మంటినా
దురితంబుల్విడగొట్టు మంటి ఘనచేతో మోదమిమ్మంటి మ
ద్గురువర్యుండవటంటి తత్క్షణమున న్కోట్యర్థమిమ్మంటి స
త్కరుణన్బ్రోవవె కొవ్వునూరి పురిసీతారామధాత్రీశ్వరా॥ ౨౨
వరదుడవైననేమి ధనవంతుడవైనమరేమి కౌస్తుభా
భరణుడవైననేమి బలవంతుడవైన పనేమి మమ్ముల
న్విరివిగ నేలకున్న నిను వేడుదు నాఖగరాడ్తురంగ స

త్కరుణను చిన్ని కాశయను గాచిన శ్రీరఘురామచంద్రమా। ౨౩

బిసరుహా గర్భతండ్రివయి ప్రేమ దలిర్పగ వద్దికాసులం
వెసగొనినట్టి నిన్నుగని వేడిన ద్రవ్య మొసంగువాడవే।
రసికుడవంచు వేడినను రావొక కొండనుజేరె కేశవా
కరుణను చిన్ని కాశయను గాచిన శ్రీరఘురామచంద్రమా ౨౪

వనగల మత్కవిత్వమును ప్రాజ్ఞులకిచ్చిన మోసమంచు నా
రసుడగు వైశ్యరత్నమయి రాజలు కాశయకిచ్చితీకృతి
న్నొకసరితి నీదయామృతము గోపతినందిత నన్ను బ్రోవవే
వసుమతి కొప్పనూరిపురివాసరమేశ్వర రామచంద్రమా ౨౫

పెనగెటి కర్మజాలముల పెంపునడంచి ముదంబు మీర నీ
వనుపమ భాగ్యమిచ్చెటి మహాత్ముడవంచు దలంచి మిమ్మునా
మనమున గొల్తు నిప్పుడనుమానము లేకనునన్ను బ్రోవవే
మనుమనిచిన్ని కాశయను మానుగనేలిన రామచంద్రమా ౨౬

జనకుడు బ్రోవకున్న మది జాలియొకింతయు లేకయున్న త
జ్జననియె గాచుగాన మమసాదెటి భూతల జాతకున్వొస
న్వినయముతోటి నీవుశలవిచ్చిన తక్షణమందు నేలదా
ఘనుడగు చిన్న కాశయను గాచిన శ్రీరఘు రామచంద్రమా ౨౭

సతతము నిన్ను వేడినను సత్కృతు లిచ్చిన నిర్దయామతిం
వితతదరిద్ర వేదనల విశ్వములోన కృశించుచున్న నా
కతులితభోగ సంపదలనైన నొసంగ విదేమివింత ప్ర
స్తుతగుణ చిన్ని కాశయను సొంపుగనేలిన రామచంద్రమా ౨౮

జలనిధి మేరదప్పినను శంభునిశూలము పోటుదప్పినన్।
న్నలినజువ్రాత దప్పినను నాగకుల ప్రభుకాటు దప్పినన్
గలశజమాట దప్పినను కంతునిబోలిన చిన్ని కాశయన్
భళివలుకాడిదప్పడని వాసిగనేలిన రామచంద్రమా॥ ౨౯

కొసరితి నీ దయామృతము గ్రోలితిని నీపదకంజతోయముం
కొసరితి నీ ప్రసాదమును గోరిభుజించితి చక్రహస్త యీ
వసుమతిలో నదీనజన వర్గము నేలిన పద్మనాభసా
రసుడగు చిన్నికాశయను రక్షణజేయవె రామచంద్రమా॥ ౩౦

తెగువతనంబుతో వెదకి తేలునుబట్టి తపించురీతినీ
జగతిని దుఃఖవేదనల జాలముబొందితి మోసమొందితిం
ఖగపతి వాహనాతుదకు గంటిని నీమృదుపాదకంజము
ల్నగధరచిన్ని కాశయకు నాకమొసంగవె రామచంద్రమా. ౩౧

పతితజనాళి మోక్షపద పద్యములల్లితి పొట్టకోసమై
సతతమునీ చరిత్రములు సత్కవితం రచియించనైతి ఘు
ర్గతికి భయంబు జెందినను గాంచితినా మొరలాలకించవే
హితమతి చిన్నికాశయను హెచ్చుగనేలిన రామచంద్రమా.

నినునుతిజేయ గానజుడనే పురుహూతుడనే నరుండనే
ఫణిపతినే భవత్కృతులు భక్తిరచించిన దాసదాసుడన్
మనుజులలో నదుర్బలుడ మానక నిన్భజియింతు బ్రోవవే।
ఘనముగ చిన్నికాశయనుగాచిన శ్రీరఘురామ చంద్రమా॥ ౩౩

ప్రొక్కితి వేడుకుంటి న్నృపముఖ్యుడ వంటిగురుండవంటినా
చిక్కులుబాపుమంటి సురసేవితమూర్తి వటంచు గొల్చితే
చక్కగజూడవైతి వెటుసైతును భవ్యదయాంతరంగ పె
న్మక్కున చిన్నికాశయను మాటికినేలిన రామచంద్రమా॥ ౩౪

గ్రోలెదనీ కథామృతము గ్రోలెదనీ పదకంజతోయమున్
మేలగుజాతి పీవనుచు మాతిస్మృతినిచ్చినాడమా
పాలిటదైవమీవనుచు ప్రార్థన జేసితి నన్ను బ్రోవుజా ౩౫
గేలను చిన్నికాశయను హెచ్చుగనేలిన రామచంద్రమా॥

సారసనాభనీ కృపకుసాగిలి మ్రొక్కితినన్ను బ్రోవవే
కోరితినీ వరంబులను కూరిమిచేనను గాంచుమంచుమం
దారప్రసూన బృందముల తప్పక నీపదపూజజేతు ని
ర్ధారుణి కొప్పునూరి పురధామరమేశ్వర రామచంద్రమా. ౩౬

చిక్కితివేడుకొంటి ననుచిక్కులు బెట్టకుమంటి నీవెనా
చక్కనిసామివంటి ననుసాదెటి తండ్రివి నీవటంటి నే
టక్కులుబల్కనంటి ననుడాసి కృతార్థునిజేయుమంటి నే
గ్రక్కునచిన్నికాశయను గాచిన శ్రీరఘురామ చంద్రమా. ౩౭

సన్నుతశాలివీవె గుణసంపదలందున పెద్దవీవె యా
పన్నులదాతవీవె మును భక్తుల బ్రోచిన దైవమీవె నీ
కన్నమహాత్ముడేడి నినుగాంచి కృతార్థుడనౌదునంచు ని
న్నెన్నెద కొప్పునూరినగరీశ్వర రామనృపాలచంద్రమా॥ ౩౮

దోసిలి యొగ్గినాడ కడుదోసముల న్మనుజేసినాడ నీ
దాసుడదాసదాసుడను దాతవె నీవని నమ్మియున్న నా
యాసములేలగల్గు భవదాజ్ఞ మెలంగితి నన్ను బ్రోవవే
వాసిగకొప్పునూరి పురవాస ధురంధర రామచంద్రమా॥ ౩౯

మకరముచేత చిక్కుబడి మత్తగజేంద్రుడు నిన్ను వేడగా
చకచకనేగి చక్రమును సాహసమొప్పగ వైచినంతలో
వికవికలై ధరంబడగ విహ్వలుడై మకరేంద్రుడప్పుడే
ప్రకటిత కొప్పునూరి పురవాస జనార్దన రామచంద్రమా॥ ౪౦

కమలజసంభవుండు మును గాఢసుషుప్తిని జెందియుండగా
కుమతుడు సోమకాసురుడు కుట్రతనంబున వేదపంక్తిన
క్రమముగ చోరవృత్తిగొని కంధినిజొచ్చిన మీనరూపమై
విమతునిద్రుంచి మిన్కులను వేధకొసంగవె రామచంద్రమా॥

సురలున్దానవులు న్పయోధిదగువన్నొంపొవ్వ మంధానమా
గిరివారాశి మునుంగగా కమఠమై కేల్మోద్చు దేవాళి న
త్తరి రక్షించి సుధారసంబిడిన మాదైవంబ వీవేకదా
కరుణన్బ్రోవవె కొప్పునూరిపురి సత్కంజాక్ష రాట్చంద్రమా॥

నిరుపమధర్మమార్గమున నీతులుజెప్పెడి సూనుఁబట్టి దు
ష్కరమగు బాధపెట్టుటనుగాంచి యనంతనృసింహరూపమున్
విరివిగదాల్చి కంబమున విక్రమమొప్పజనించి శాత్రవో
దరమునుజీల్చి డింభకుని ధన్యునిజేయవె రామచంద్రమా॥ ౪౩

అదితికిబుట్టి వామనుడవై దనుజారికి కేలుజాచి త
త్పృథివిని మూడుపాదముల భీమబలోన్నతి నాక్రమించి సం
పదలు బలారికిచ్చి యశుభంబులద్రుంచిన మూర్తివీవె సం
పదగల కొప్పునూరి వరపట్టణ రామనృపాలచంద్రమా॥ ౪౪

దుర్జనులైన రాజులనుద్రుంచి పరాక్రమమొప్ప కార్తవీ
ర్యార్జునుని న్వధించిన సుధామరకోటి ముదంబుజెంద శౌ
ర్యార్జితద్రవ్య మొక్కఘనయజ్ఞము కిర్పణజేసితీవెకా
నిర్జరవంద్య భార్గవ మునిస్తుత రామనృపాలచంద్రమా॥ ౪౫

గారవమొప్పకోసలజగర్భమునందు జనించి పూర్వబృం
దారకులన్వధించి ఘనతాపస వృత్తివహించి కీర్తిది
క్పూరితమైవెలుంగ నృపపూజ్యతనొందిన రాఘవేంద్రమా
కోరికలిచ్చి బ్రోతువని కోరితి రామనృపాలచంద్రమా॥ ౪౬

హాలము సలాయుధంబులను హస్తములన్ధరియించి వైరి మం
డలములనెల్లగూల్చి మెయిడాలు శశాంకుని మించుచుండదో
ర్బలమున తేజరిల్లు యదువంశపవిత్రుడవీవెకాదె భూ
తలమున చిన్నికాశియను ధన్యునిజేసిన రామచంద్రమా॥

ఘనరుణబాధచే నెప్పుడు కష్టముజెంది యనేకదేశము
ల్వినయముచే జరించి యవివేకముమాని భవత్పదాబ్జము
ల్మనమున నిల్పిగొల్చితిని మామక లోభములెల్లమాన్పవే
జననుత చిన్నికాశయను పాదిన శ్రీరఘురామచంద్రమా॥

గురుతరమైన వల్వలిడి కోమలి నేలిన రీతినన్ను స
త్కరుణను బ్రోతువీవనుచుగంటి భవత్పద పంకజంబుల
న్దురితవిదూర నీకృపకు దోసిలియొగ్గిలి మమ్ముగావవే
నరగున చిన్నికాశయను పాదిన శ్రీరఘురామచంద్రమా॥ ౪౯

అరమరసేయనేల నిపుడొకటి కోర్వక నిన్నువేడితి
న్విరివిగ నన్నవస్త్రములు వేడ్క నొసంగెటి దాతవంచునీ
చరణసరోజ యుగ్మమును సన్నుతిజేసితి బ్రోవవేదయ
న్కరుణను చిన్నికాశయను గాచిన శ్రీరఘురామచంద్రమా॥

ధరనిను వేడుచుంటినను సాదెటిదైవ మీవి నీవటంటి సు
స్థిరమతిచేత నీభజనజేసెటి నన్ను తరింపజేయవే
ధరధర నీకుదాసుడను దానవదూరము కుంద మాధవా
కరుణను చిన్నికాశయను గాచిన శ్రీరఘురామచంద్రమా॥

దురితములు న్దొలంగుటకు దోసిలియొగ్గితి నన్నుబ్రోవవే
వరద దయానిధే పతితపావననామ సురేశవంద్య నీ
చరణముల న్భజించె దనుసాధుజనస్తుత భూరమేశశం
కరనుతపాదయుగ్మసిను గాంచి కృతార్థుడనైతి నేడు స
త్కరుణను చిన్నికాశయనుగాచిన శ్రీరఘురామచంద్రమా॥ ౫౨

స్థిరమతిచేత నీభజనజేయక ముక్కరులెల్ల ధాత్రిలో
నరకముకేగి బాధల మనంబులుతల్లడపాటుజెందిరం
చెరిగి నుతించినాడ మమునేలెడి దాతవు నీవటంటి స

త్కరుణను చిన్నికాశయను గాచిన శ్రీరఘురామచంద్రమా॥౧౩
వరదుడవైననీవె సురవర్ణితమూర్తివి నీవెథారుణీ
శ్వరుడవు నీవెభక్తజన వర్యులనేలెటిదాతవీవె మద్గురుడవు నీవె
నీకృపకు దోసిలియొగ్గితి బ్రోతువంచు స
త్కరుణను చిన్నికాశయను గాచిన శ్రీరఘురామచంద్రమా॥౧౪
స్థిరతరమైన నీపురము జేరుటకై భవదీయపాదము
ల్స్మరిపెము చేతగొల్చితిని ముఖ్యుడవీవని నమ్మియుంటినా
దురితముల న్హరింప వెస దోసిలియొగ్గితి నన్నుబ్రోవవే
కరుణను చిన్నికాశయను గాచిన శ్రీరఘురామచంద్రమా॥౧౫
కరివరునేలినాడవని కాకినిబ్రోచిన రాజవంచు ని
త్తరినిను నమ్మియున్ననను ధన్యునిజేయవె లోకనాధమం
దరధరవాసుదేవ ఘనతాపస తాప నివారమాధవా
కరుణను చిన్నికాశయను గాచిన శ్రీరఘురామచంద్రమా॥౧౬
కరమనురక్తిమందరము కవ్వముగా గొని నిర్జరాసురుల్
వరమతిచేత కంథిదరువన్ కమఠాకృతి దాల్చినట్టినీ
చరణములన్భజించెదను సత్యము దప్పక నన్ను బ్రోవవే
కరుణను చిన్నికాశయను గాచిన శ్రీరఘురామచంద్రమా ॥౧౭
ధరణిని బౌద్ధమూర్తవయి దానులనెల్ల తరింపజేయగా
విరివిగమించినట్టి నినువేడితి నద్దయజూచి బ్రోవవే
సరసిజనేత్రమానిజన సన్నుతభవ్యచరిత్ర నేడు స
త్కరుణను చిన్నికాశయను గాచిన శ్రీరఘురామచంద్రమా॥౧౮
గరుడతురంగ నీవికను కల్కివనంజెలు వొందెదంచు నీ
చరణములన్భజించుటకు సాధుజనంబులు మోదమందగా
వరములొసంగవే భువిని వర్ణనజేసితి సత్యసాంద్ర స

త్కరుణను చిన్నికాశయను గాచిన శ్రీరఘురామచంద్రమా ౫౯

ధరవసుదేవపుత్ర ఘనధర్మచరిత్ర సురారిజైత్రసుం
దరతరగాత్రమా ధవబుధస్తవనీయ రమాకళత్రమం
దరధర శౌరిమిత్రనను ధన్యునిజేయవె నిన్నుగొల్తు స
త్కరుణను చిన్నికాశయను గాచిన శ్రీరఘురామచంద్రమా ౬౦

పరమతి వేడినట్టి నను వంచనజేయక నేలుమంచు నీ
చరణములన్భజించెదను సాధుశరణ్య దయాలవాల భా
స్కరకుల భూప దేవముని సన్నుతమా మొరలాలకించవే
కరుణను చిన్నికాశయను గాచిన శ్రీరఘురామచంద్రమా ౬౧

మ॥ ధరణీనాథరఘువ నీకు శౌరిహితుడై దాక్షిణ్యభావంబునన్
వరము ల్పైకుకొనంగనంచు నిను సేవంజేంతు నన్నేలవే
సురరాట్ఖగ ధురీణనీచరణము ల్సొంపొప్పగా నమ్మితి
న్కరుణంజూడవె చిన్నికాశయను వేడ్కన్బ్రోచురాట్చంద్రమా॥

మ॥ వరగర్వంబున నిన్ను సాల్వుడు సభన్వంచింప దూషించు
నత్తరి ఖండించిన శౌర్యమూర్తివని నేధ్యానింతు నీనామము
న్నరసంస్తుత్యదయాలవాల భువిలో నన్నేలవే ప్రేమచే
ధరజెల్వొందిన కొప్పనూరిపుర సీతారామరాట్చంద్రమా॥ ౬౩

మ॥ సతతంబు న్భవదీయపాదములపై సాష్టాంగదండంబున
న్నతిగావించెద గావవే నను జగన్మాన్యప్రభావాఢ్యవం
దిత భర్మాంబర దీనరక్ష శుభసందీప్తాంగ రాజేంద్ర వం
దిత కల్యాణధురీణ రామవరపృథ్వీనాథ రాట్చంద్రమా। ౬౪

మ॥ వరమాప్తుండవటంచు మోక్షైకరము ల్పద్మాక్ష నిన్నెంచెద
న్వరహాలెన్నిగణించె నేని విలసద్వైకుంఠముం జేరునా
నిరతంబు న్భజియింతు నీచరితము ల్నేర్పొప్ప వర్ణింతు న

త్కరుణ న్బ్రోవవె చిన్నికాశయను సీతారామరాట్చంద్రమా॥

మ॥ యిఁకనొండన్భవ వ్యాపాకములు నాహృత్పద్మమందుంచిదు
ష్కర పాపాటవులెల్లఁగాల్చి ఘనభాస్వత్పుష్పబృందంబుఁనం
గురిగా నర్పణజేతు సంపదలు చేకూరంగ మన్నించి స
త్కరుణంజూడవె కొప్పునూరిపుర సీతారామధాత్రీశ్వరా॥ ౬౬

మ॥ దురితుల్గొందరు నిన్నుఁగూర్చి తపముల్ఘోరంబుగాఁజేసి నీ
వరముల్గైకొని దుర్మదాంధులయి నిన్వాదించిరట్లాడు త
స్కరబృందంబులదూరి నీకరుణకే కైవారముల్జేతు ని
త్తరి రక్షింపవె కొప్పునూరిపుర సీతారామధాత్రీశ్వరా॥

మ॥ కరమొప్పంచతురాననాండములునీ గర్భంబునందాల్చి న
త్వరజస్తామస ధారివైననిను నేధ్యాన్నించి యుష్మత్పదాం
బురుహంబుల్మదినిల్పు దిత్తరిని నన్బోషింప గానీవెభా
స్కరవంశాంబుధి సోమరామ నరరాట్కంఠీరవా రాఘవా౬౭

మ॥ శరఘుల్గాచిన మీనపంక్తి క్రియనీ సాన్నిధ్యమున్బాయ జా
లరమానాథను తాంఘ్రియుగ్మ హరినీలావణ్య మెన్నంగని
జరబృందంబులకైన శక్యమె మహీశా రామ సీతాపతీ
కరుణంజూడవె కొప్పునూరి పురరాట్కంఠీరవా రాఘవా॥

నగరాడ్ధైర్య మృగేంద్ర శౌర్యను మబాణస్తుత్య సౌందర్యవ
న్నగరాజస్తుతరాజవర్య నినుధైర్యంబొప్ప సేవింతునే
ఖగరాట్తుంగతురంగనీ దుదయకే కైవారముల్ జేతునీ
జగతీమండలి చిన్నికాశయకు మోక్షంబిచ్చు రాట్చంద్రమా॥

నిరుపమమైననీ కథలు నేరచియించిన నన్నుఁబ్రోవక
న్వరమదరౌద్ర వేదనల బాల్పడజేసితి వెట్లుతాళుదు
న్వరదము కుందమాధవ భవస్తుత దివ్యచరిత్రబ్రోవవే

కరుణను చిన్నికాశయనుగాచిన రామనృపాల చంద్రమా॥ ౨౧
శరణనివచ్చి రేని రిపుసంఘము నైనను గాతునన్ననీ
వరమప్రతిజ్ఞ జూచితిని భక్తిరచించితి నృత్తపద్యము
ల్నిరతము నన్ను బ్రోవుమనినిన్ను భజించితిదీనపాలన
త్కరుణను చిన్నికాశయను గాచిన రామనృపాల చంద్రమా.
మొరవిన వేమి శేతు నృపముఖ్యులు ధర్మము దప్పిరయ్యసం
గరములు సంభవించె కడుకష్టము చేత క్రుశించిమానవు
ల్దురుతరమైన రోగములగూలిరి తక్కినవారి నైనన
త్కరుణను బ్రోవవేవరద కౌతుకమొప్పగ రాము చంద్రమా॥
సరసిజనాభ యాచకులు సన్నుతిజేసిన బిచ్చమైన బె
ట్టరుమెడబెట్టి ద్రోయుదురు దాతురుదండము కేలబూనిభూ
వరుడవటంచు గొల్చితిమి వర్షమొసంగగ మేఘుసంపవే ౨౪
కరుణను చిన్నికాశయను గాచిన శ్రీరఘురామచంద్రమా॥
పరమముదంబు మీరనిను ప్రార్థనజేసితి భక్తపాలనీ
చరణములాశ్రయించితి ని చారుపయోద శరీరగావవే
నరవరులెల్ల జూడమము నాకని వాసులజేసి భూమిలో
కరువునుమాన్పమంచు నిను గంటిక్రుతార్థునిజేసి బ్రోవవే
వరగుణచిన్నికాశయను సాదిన శ్రీరఘురామచంద్రమా॥ ౨౫
కరుణను బ్రోచుతండ్రివని గాంచితి నిన్ను ముదంబుమీరమ
న్కరివరుని న్విభీషణుని కాకిని బ్రోచి నరీతినన్ను నీ
వరమప్రతిజ్ఞ దప్పకను భవ్యకృతిన్గొని నన్నుగావవే
వరగుణ చిన్నికాశయను సాదిన రామనృపాల చంద్రమా ౨౬
వరకోపంబున నంబరీషనృపతి న్వాంచింప దూర్వాసు డ
త్తరి నేతెంచిన నిన్నుగూర్చి మదిలో ధ్యానింప రక్షించితే

పరమాత్ముండవు నీవె కావెభువి నన్పాలింపవే శ్రీధరా
ధరజెల్వొందిన కొప్పునూరిపుర సీతారామధాత్రీశ్వరా ౭౭

గురుతరమైన వల్వలిడి కోమలినేలిన దీనరక్ష నీ
కరుణకు దోసిలొగ్గితిని కంజదళాక్ష ముకుందమాధవా
వరద దయానిధే పతితపావననామమునీంద్రపోషణా
సరగున చిన్నికాశయను సాదిన శ్రీరఘురామచంద్రమా ౭౮

గురుతరమావిపద్దశలగుందుచు నీ చరణాంబుజంబుల
న్మరువక గొల్చుచున్న నయమార్గమొసంగవిదేమిచిత్రమో
సారనుతప్రపచారహారి సోదర భవ్యదయాంతరంగ స
త్కరుణను చిన్నికాశయను గాచిన శ్రీరఘురామచంద్రమా ౭౯

వరదుడవైన నీవె మునివర్గము నీవె గురుండవీవె శం
కరుడవు నీవె భూతజనకాండము నీవనిభక్తిచేత నీ
చరణసరోజయుగ్మములు సంస్తుతి జేసిన నన్నుబ్రోవవే
సరగున చిన్నికాశయను సాదిన శ్రీరఘురామచంద్రమా ౮౦

మ॥ ధరలో వేల్పులనేకులుం గలరు నీధైర్యత్వమౌదార్యసుం
దరచాతుర్యము లెరికైనగలవే దాక్షిణ్యచిత్తాబ్జభా
స్కరచంద్రద్వయనేత్ర దేవనుత నీసామ్రాజ్యమేమందు ని
త్తరి నన్నేలవె కొప్పునూరిపుర సీతారామ ధాత్రీశ్వరా ౮౧

కరుణంజూడు మహాత్మనిన్ను గనగాకాంక్షించి నీసాటిసుం
దరు లెందైనను లేరు లేరనిల సత్కళ్యాణ వాగ్ధాటిచే
శరణంటి న్బరికింపవే నను మహాసామ్రాజ్యధౌరేయశ్రీ
ధర దామోదర కొప్పునూరిపుర సీతారామ ధాత్రీశ్వరా ౮౨

కొరగాదన్న భవత్కథామృతము నే గ్రోలంగ వాంఛింతు నే
వరమాధుర్యకవిత్వమున్బలుకు దేవా రాసి గంభీరభా

స్ఫారచంద్రద్వయము నేత్రనీ కృపకు నేనై కైవారముం జేతు ని
ద్ధరఁజెల్వొందిన కొప్పునూరి పురి సీతారామ పృథ్వీశ్వరా ౮౩
పురుహూతుండు భవత్పదాంబుజములన్ బూజించి బల్మారు నీనామ
ధురదివ్యామృతపానపారవశుఁడై దుర్మార్గులన్బట్టి సం [మా
గరరంగంబున ద్రుంచి మించె నట నీకారుణ్యమేమందు ని
ద్ధరఁజెల్వొందిన కొప్పునూరి పురి సీతారామ ధాత్రీశ్వరా ౮౪
అరవిందాసన దేవతాళికి నీయౌదార్యగాంభీర్య భా
సురచాతుర్యములెన్నరాదనఁగ నింసొంపొప్పవర్ణింపము
వ్వురుఁడౌనాకు వశంబె ధాత్రినిల సత్కల్యాణ ధౌరేయ శ్రీ
ధరనన్నేలవె కొప్పునూరి పురసీతారామ రాట్చంద్రమా ౮౫
వరదుండీశుఁడ వంచు నిన్నెపుడు సేవన్ జేసి యుష్మత్పదాం
బురుహద్వంద్వముల న్భజింతు విలసద్భోగంబు మాకియ్యవే
వరచారిత్ర రమాకళత్ర నరదేవస్తోత్ర సద్వక్త్ర శ్రీ
ధరనన్నేలవె కొప్పునూరిపుర సీతారామ ధాత్రీశ్వరా ౮౬
శరమొక్కటె యెక్కుబెట్టినను శాత్రవుఁడాజిన శించు నర్థికి
న్విరివిగ దానమిచ్చినను విశ్వములోన ధనీకుఁడౌను నీ
చరితము లెన్న శక్యమె ప్రసాదమొసంగవె భక్తపాల మం
దరధర కొప్పునూరిపురధామ ననుం గృపనేలు రాఘవా॥ ౮౭
పురుషుఁడు దర్పణంబొకటి పొందుగ సృష్టియొనర్చి దానిలో
గురుతరమైన రూపమును గొప్పగఁగన్గొనురీతి నీచరా
చరములలోన వెల్గుదువు సర్వము నీవయి భూరమేశ స
త్కరుణను చిన్ని కాశయను గాచిన రామనృపాలచంద్రమా॥ ౮౮
స్థిరమతితో జగంబులను సృష్టియొనర్చి తదంతరంబులో
విరివిగ వెల్గుచుందువని వేడ్కనుతింతు భవత్పదాబ్జము

ల్గురుతరమైన నీమహిమ కుండలిరాజుకు నెన్నశక్యమే
సరసుని చిన్నికాశయను సాదిన రామనృపాలచంద్రమా॥ ౮౯
నరహరి నిన్భజించుటకు నారదమౌనికినైన శక్యమే
దురితుడనైన నామదికి దోచువిధంబున నిన్ను వేడితి
న్వరమొకటియ్యవే కలుషవర్గములున్నను జెందకుండ ని
ర్ధర విభవంబొసంగు మురదైత్యవిదూర నృపాలచంద్రమా॥
విరివిగ భూతకోటులను వేడుకమీరగ నాటకాని వై
ఖరిని నటింపజేతువు ప్రకాశగుణాకర భక్తపాల నీ
నిరుపమమైన మాయగననేరక నల్వభవత్సుతుండునై
బరగెను కొప్పునూరిపురిపాల ననుం కృపనేలు రాఘవా॥ ౯౧
సరసిజనాభ నిన్నుగననేరక మానవులెల్ల ధాత్రిలో
బారిబారిజచ్చుచు న్మరల బుట్టుటజూచి నిరంతరంబు నీ
నిరుపమమైన సన్నిధిని నిర్మలసౌఖ్యమొసంగుమంటి స
త్కరుణను చిన్నికాశయనుగాచిన రామనృపాలచంద్రమా॥ ౯౨
మరణము జెందువేళలను మాధవ నీచరణాంబుజంబుల
న్మరతునటంచు నీస్మరణ మాటికి మాటికి నేటిదాక నే
గురుతుగజేసినందులకు కోర్కెలొసంగెదవంచు నమ్మితి
న్కరుణను చిన్నికాశయను గాచిన శ్రీరఘురామచంద్రమా॥
కడుసంసారపయోధిలోమునిగి దుష్కర్మంబులంజెంది యె
ప్పుడు దారిద్ర్యముచేకృశించితి మహిన్బొల్పొందసాంబ్రాజ్యము
ల్వడిగా నిచ్చెదవంచువేడితిగదే వారాశిగంభీర నీ
యడుగుల్నమ్మిన బ్రోవవేమిటికి నిత్యానంద రాట్చంద్రమా॥
విరివిగ నీచరిత్రములు వేడ్కపఠించితి నీదుమంత్రము
ల్గురుకృపచే స్మరించితిని గోపతివంద్య పదారవింద స

త్కరుణను జూడవేమిటికి కల్మషము ల్విడగొట్టి బ్రోవవే
నరగుని చిన్నికాశయను సాదిన రామనృపాలచంద్రమా ౯౫
అతులిత ధర్మమూర్తీ వనిమూర్యులుని న్వినుతించిరంచు స
త్కృతులు రచించి నీకొసగితి న్కృపజూచి ముదంబుమీర సం
తతము శుభంబులిచ్చినను ధన్యునిజేయవె విశ్వతుంద శ్రీ
పతివనిగొల్చు కాశయను పన్నుగనేలిన రామచంద్రమా॥ ౯౬
గురుకరుణా విశేషమున కొన్నికృతుల్రచి యించినాడత
స్కరుడనుగాను నీచరణకంజముల న్వినుతించువాడని
ర్జరనుత నన్నుబ్రోవవె ప్రసన్నుడవై కడుభాగ్యమియ్యవే
నరసుని చిన్నికాశయను సాదిన రామనృపాలచంద్రమా॥ ౯౭
సమ్మతితోడ నైకొనుము సారెకువేడెద నీచరిత్రమే
నిమ్మహినుండగోరి రచియించితి మద్గురువర్యుడైన శ్రీ
తుమ్మలచెర్వు మల్లయను దోషవిదూరుని గొల్చినాడ క్షే
మమ్మున కొప్పునూరిపుర మందిర రామనృపాలచంద్రమా॥ ౯౮
కొండలరేనిబోలు సరికొండ కులాభరణుండ భట్టు వం
శుండల సత్కవిత్వనయ శోభితకోటమ రాజపుత్రుడ
న్పండితుడన్ నృసింహసుడను భక్తిరచించితి వృత్తపద్యము
లుండగ నేనొనంగితిని ధన్యునిజేయవె దీనరక్ష భూమండలిలోన
కాశయను మాన్యతనేలిన రామచంద్రమా॥ ౯౯
ఘనమగురామచంద్ర శతకంబు నిరంతరము న్పఠించు స
జ్జనులు కృతార్థులై సకల సంపదలంది యనంతరంబు వి
ష్ణుని సదనంబుజేరుదురు శోభనమొందుదు రిద్ధరిత్రిలో
వనజదళాక్షు సత్కృపను వాసిగమించుదురెల్ల కాలముల్॥ ౧౦౦
శ్రీసీతారామార్పణమస్తు

కీర్తన

రామసద్గుణధామ శుభకామా । సూత్రామవందిత। నామవిభవస్తోమరణభీమా । ప్రేమమీర నిన్ను నేను వేమరు ప్రార్థించుచున్న నా మొరాలించావదేమి నన్నుబ్రోవవేమి శేతు ॥ రామ॥ ఘోరకల్మషదూరసువిచారా । సారాసనాభ సూరిజనమందార యుపకారా । మేరుగిరిధీర నా నేరమూ లెంచాక నేడు కూరిమీచే గావకున్న నారాయణుండవేర॥ రామ॥ మందరోద్ధరమారసుందరా । పూర్ణేందువదనా కుందరదన సనందనార్చితా సందియంబుమాని నిన్ను డెందమూన గొల్తు గోవిందము చికుందపోష వందనంబు జేతునీకూ ॥ రామసద్గుణ॥ శీలశోభనజాలమునిలోలా । భూపాలవాలఖిల్యస్తోత్రవరచేలా । మేలొసంగి కరుణజూడవేల భవ్యఖేలమా! పాలి దైవమానినిన్ను బ్రస్తుతింతురార వేగ॥ రామసద్గుణ॥ కన్నతండ్రివినీవె ఖగగామి। మన్నించవేనను సన్నుతింతును నిన్నునాసామీ । చెన్నుమీర కొప్పునారి సీతారామచంద్రమా । చిన్నికాశయాఖ్యునేలు పన్నగాశాయీవి నీవె ॥ రామసద్గుణధామ శుభకామా సూత్రామవందిత నామ విభవస్తోమరణభీమా । ప్రేమమీర నిన్ను నేవేమరూప్రార్థించుచున్న నామొరాలించావా నన్నుబ్రోవ వేమి శేతూ॥

శ్రీ రామార్పణమస్తు.

మంగళహారతి.

శ్రీరామరఘురామ శృంగార గుణధామ మంగళం జయ మంగళం॥ సారాసజనలోల సన్నూతవరశీల మంగళం శుభ

మంగళం॥ సత్యవాగ్భూషణ శాస్త్రావశోషాణ మంగళం జయ మంగళం॥ మందరగిరిధీర వందితసువిచారమంగళం శుభమంగళం॥ రతిరాజసుందార రమణీయ్య కంధరమంగళం శుభ మంగళం॥ పండితసన్నుత్ర భాసూర చారిత్ర మంగళం శుభమంగాళం॥ ప్రహ్లాదసంరక్ష ప్రకటదుర్జన శిక్షమంగళం శుభమంగళం॥ హరిసమరోష బ్రహ్మానందకర భావమంగళం శుభ మంగళం॥ వర్ణిత కేయూర వారాశి గంభీరమంగళం శుభమంగళం॥ ధారుణీవరకొప్పు నూరి సీతారామమంగళం జయమంగళం॥ చిన్నికాశయనేలి జెల్వొందురఘురామ మంగాళం శుభ మంగాళం.॥

శ్రీ రామార్పణం.